# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL SINCE 1950 · 1969 TO 2029 · DIAMOND JUBILEE · REACHING NATIONS

**India's National Spiritual Newspaper** ₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

**Vol. XXXI** YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 SEPTEMBER **No. 10**


## THE HOLY BIBLE

Please memorize this portion

కీర్తనలు 103:1-10

1. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. నా అంతరంగముననున్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము.

2. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువ-కుము

3. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు.

4. సమాధిలోనుండి నీ ప్రాణమును విమోచించు-చున్నాడు కరుణాకటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు

5. పక్షిరాజు యౌవనమువలె నీ యౌవనము క్రొత్తదగుచుండునట్లు మేలుతో నీ హృదయమును తృప్తిపరచుచున్నాడు

6. యెహోవా నీతిక్రియలను జరిగించుచు బాధిం-పబడు వారికందరికి న్యాయము తీర్చును

7. ఆయన మోషేకు తన మార్గములను తెలియ-జేసెను ఇశ్రాయేలు వంశస్థులకు తన క్రియలను కనుపరచెను

8. యెహోవా దయాదాక్షిణ్య పూర్ణుడు దీర్ఘశాంతుడు కృపాసమృద్ధిగలవాడు

9. ఆయన ఎల్లప్పుడు వ్యాజ్యెమాడువాడు కాడు ఆయన నిత్యము కోపించువాడు కాడు.

10. మన పాపములనుబట్టి మనకు ప్రతికారము చేయలేదు మన దోషములనుబట్టి మనకు ప్రతిఫలమియ్యలేదు.

## జ్ఞాపకముంచుకొనుటకు జ్ఞాపకముంచుకొనుము

REMEMBER TO REMEMBER!

సహోదరి. జెస్సి బీనా శ్యామ్



దేవుడు కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను- ఎఫెసీ.... 4:13

అన్నివేళ్ల విస్తరింపబడిన మా ప్రతి ధ్వనించు పిలుపు కుటుంబ-సభ్యులందరికి మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు ఆశ్చర్యకరమైన నామములో శుభములు.

మా మాస పత్రిక ద్వారా మీ అందరితో ఈ విధముగా సంబంధము కలిగియుండుట అనేది ఎల్లప్పుడు ఆనందము మరియు ఆధిక్యతయై ఉన్నది. ఈ మాసపత్రిక మీకు ఆశీర్వాదకరముగా ఉన్నట్లయితే, దయచేసి మాకు వ్రాయుటకు సంకోచించకండి.

మీ అమూల్యమైన సలహాలు మరియు అభిప్రాయములకు మేము ఎంతో కృతజ్ఞులమై యున్నాము.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు!

మనకు బోధించిన మరియు మనలను ప్రభావితము చేసినవారిని జ్ఞాపకముచేసుకొనుట!

తరువాయి తరమువారి మనస్సులను వెలిగించుటకు తమ జీవితములను సమర్పించుకొనిన ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయుచున్నారు!

ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను- ఎఫెసీ.... 4:13

తరువాయి భాగము 3వ పేజీలో


ప్రతిధ్వనించు పిలుపు



క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

ప్రతిరోజు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత

2 నిమిషముల వర్తమానము!

ఇంగ్లీషు, హిందీ భాషలలో- 1 AM

తమిళము మరియు తెలుగు భాషలలో - 2 AM

మరియు

తమిళము మరియు ఇంగ్లీషు వర్తమానము మరియు ప్రార్థన

ఆదివారము 8:30 మరియు 6 PM

మీరు ఆశీర్వదింపబడినట్లయితే దయచేసి సబ్‌స్క్రైబ్ చేయండి! మీరు ప్రేమించే మరియు లక్ష్యముచేయువారికి షేర్ చేయండి.

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)



## *from your dearly beloved brother...*



### ...నేను వారి దేశమును స్వస్థపరచుదును (2 దినవృత్తాంతములు 7:14)

ప్రభువునందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామములో మీలో ప్రతి ఒక్కరికి శుభములు తెలియజేయుచున్నాము!

దేవుని సమృద్ధి కృపచేత, మా పరిచర్య ఆగష్టు 10వ తేదీన 58వ సంవత్సరములోనికి ప్రవేశించినది. ఆగష్టు 08, 09 మరియు 10వ తేదీలలో మా సంఘములో నిర్వహించిన ప్రత్యేకమైన ఆత్మసంబంధమైన మీటింగ్స్‌నందు తన సమృద్ధియైన ఆశీర్వాదముల కొరకు మేము ప్రభువును స్తుతించుచున్నాము మరియు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. గడిచిన సంవత్సరములన్నియు ఈ పరిచర్యలో నమ్మకముగా మాతో నిలిచి మరియు భాగస్వాములుగా ఉండిన మీలో ప్రతి ఒక్కరికి మేము ఎంతగానో కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. మీ ప్రేమ, ప్రార్థనలు మరియు స్థిరమైన సహకారము కొరకు మీలోని ప్రతి ఒక్కరిని ప్రభువు సమృద్ధిగా ఆశీర్వదించునుగాక.



జూలై 05వ తేదీన, సహోదరి జె. విక్టోరియా, నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రాడ్యుయేట్ (డిప్లమో ఇన్ థియాలజీ) మరియు ప్రస్తుతము చెన్నైలోని ఎన్నూరు అను ప్రదేశములో ప్రభువును సేవించుచున్నది, తన కుమారుడైన జె. అన్బురాజును విద్యార్థిగా జాయిన్ చేయించడానికి మా కళాశాలను దర్శించినది.

తిరిగి కలుసుకోవడము అనే ఈ అమూల్యమైన సంఘటన మా హృదయములను కృతజ్ఞత, సంతోషము, మరియు నూతనపరచబడిన ప్రోత్సాహముతో మా హృదయములను నింపినది. పాత విద్యార్థి ప్రభువును నమ్మకముగా సేవించుచుండడము చూచి మరియు తరువాయి తరమును పరిచర్య కొరకు తీసుకొని రావడము అనేది దేవుని నమ్మకత్వమునకు ఆశ్చర్యకరమైన సాక్ష్యముగా ఉన్నది.

దేవుని కృపచేత, ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల క్రింద నెహెమ్యా బైబిల్ కళాశాలయందు 2011 -2012 అకాడమిక్ సంవత్సరమున చదువుకొను అధిక్యతను నేను కలిగియుంటిని. మొదటి దినమునుండే, బైబిల్ అనేది కేవలము చదువుకొనుటకు పట్టికగా ఉంచబడినది మాత్రమే కాదు అయితే లోబడి ప్రతి దినము దాని ప్రకారముగా నడుచుకొను జీవముగల దేవుని వాక్యము అని నేను నేర్చుకొన్నాను. నేను పొందుకున్న శిక్షణ నేను దేవుని చిత్తమును గుర్తించుటకు మరియు ఆయనకు నమ్మకముతో లోబడి నడుచుకొనుటకు సహాయము చేసినది.

ఉపాధ్యాయులచేత బోధింపబడిన బైబిల్ సంబంధమైన హితబోధ మరియు దేవునియొక్క నియమములు నా ఆత్మ సంబంధమైన జీవితమునకు మరియు పరిచర్యకు బలమైన పునాదిగా మారిపోయాయి. నాలో ప్రవేశపెట్టబడిన విలువలు- ప్రార్థన, క్రమశిక్షణ, వినయము, యథార్థత, సమయపాలన, మరియు పరిచర్యకొరకు స్పష్టమైన దర్శనము-నిరంతరము నన్ను బలపరుస్తు మరియు ప్రభువు కొరకు నా పరిచర్యలో నన్ను నేటివరకు నడిపిస్తున్నాయి.

### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Sis. Sajini Cherian
Rev. Dr. J. John Rajarathnam, B.E.S., B.D., M.Th.
Rev. Dr. K.R. Rajasekaran
Adv. N. Balaji, B.Com., M.L.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293
Cell : (+91) 98410 71852, 98412 71858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call

Our Ministries: ▢ ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ▢ BIBLECOR - Postal Courses (3 languages) ▢ YouTube Ministry ▢ Online Courses ▢ Theological Correspondence Courses (2 languages) ▢ Church Planting ▢ Nehemiah Bible Colleges ▢ Gospel Printing Press ▢ Great Commission Partners ▢ St. Paul's Matriculation School ▢ Crusades ▢ Community Development

ఈ సంస్థ ద్వారా నా జీవితమును మార్చివేసినందుకు నేను దేవునికి నా హృదయపూర్వకముగా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. నా శిక్షణ కాలమంతయు ప్రేమతో బోధించి, నడిపించి, ప్రోత్సహించి మరియు నా కొరకు ప్రార్థించిన ఉపాధ్యాయులు మరియు పరిపాలన వర్గము వారికి నేను ఎంతగానో కృతజ్ఞురాలనై యున్నాను. దేవుని రాజ్యము కొరకు అనేకమంది యౌవన స్త్రీ, పురుషులను సిద్ధపరచి వారు లోకమునకు ఉప్పుగా మరియు లోకమునకు వెలుగుగా ఉండునట్లు లేవనెత్తబడునట్లు ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు నిరంతరము ముందుకు సాగాలనేది నా ఆసక్తితోకూడిన ప్రార్థనయై ఉన్నది.

- సహోదరి విక్టోరియా

మా చదువరులందరికి మరియు ప్రతిధ్వనించుపిలుపు కుటుంబ సభ్యులందరికి మీ నిరంతర ప్రేమ, నమ్మదగిన ప్రార్థనలు మరియు ఔదార్య సహకారము కొరకు మా హృదయపూర్వకముగా మీకు కృతజ్ఞతలు తెలియ-జేయుచున్నాము. సువార్త ప్రకటించుటకు మరియు దేవుని సేవకొరకు విశ్వాసులను సిద్ధపరచుటకు మీ భాగస్వామ్యము మమ్ములను బలపరచుచున్నది.

సమృద్ధియైన కృప, సమాధానము, మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ఆశీర్వాదము మనతో ఎల్లప్పుడు ఉండునుగాక.

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్,
E.mail : sam@echoofhiscall.org

## 1వ పేజీ తరువాయి భాగము

దేవుడు మనకు ఇచ్చిన మన తల్లిదండ్రులే మన మొదటి ఉపాధ్యాయులని నేను నిజముగా విశ్వసించుచున్నాను. వీరే జీవితము యొక్క మొదటి పాఠములను మనకు బోధించి మన మొదటి అడుగుల విషయములో నడిపిస్తారు.

భారతదేశ రెండవ రాష్ట్రపతియైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క జన్మ దిన సందర్భమును జ్ఞాపకము చేసుకొనుచు ప్రతి సంవత్సరము సెప్టెంబర్ నెలలో 05వ తేదిన ఉపాధ్యాయుల దినోత్సవమును భారతదేశములో జరుపుతుంటారు. రాబోవు తరముల మనస్సులను రూపుదిద్దుటలో ఉపాధ్యాయుల యొక్క పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదిగా గుర్తించి వారిని ఎంతగానో గౌరవించాడు.



మన పాఠశాల ఉపాధ్యాయులను, సండే- స్కూలు ఉపాధ్యాయులను మనలో ఎంతమంది ఇంక జ్ఞాపకము ఉంచుకొనియున్నారో అని నేను ఆశ్చర్యమునకు గురి అవుచున్నాను. అత్యంత ప్రాముఖ్యముగా, మన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అనగా పెన్సిల్ ఏ విధముగా పట్టుకోవాలో, మన మొదటి అక్షరములను ఏ విధముగా వ్రాయాలో మరియు మన మొదటి సంఖ్యలను ఏ విధముగా లెక్కించాలో మనకు నేర్పించిన ఉపా-ధ్యాయులను మనము జ్ఞాపకము ఉంచుకున్నామా?

కాలము గడుస్తున్న కొలది, ఈ రోజు మనము ఉన్న స్థితికి చేరడానికి ఏ విధమైతే మనకు సహకరించి-నదో దానిని తరచుగా మనము మరచిపోతాము.

నా తల్లి, శ్రీమతి. జెయశీలి సెల్వన్, 32 సంవత్సరములు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురా-లుగా పనిచేసినది. మా ప్రాంతములో ఉన్నటువంటి తరతరముల పిల్లలకు అన్ని అకాడమిక్ సబ్జెక్టులను బోధించినది. అంతేకాకుండ ఆమె మా సండేస్కూల్ ఉపాధ్యాయురాలు కూడ అనగా మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తును మాకు పరిచయము చేసినది.

ఆమె ఒక విద్యావంతురాలు మాత్రమే కాదు, ఈమె ద్వారా అనేక మంది పిల్లలు ప్రభువైన యేసుక్రీస్తును యౌవనకాలములోనే పరిచయము చేసుకొనుటకు సాధన-ముగా ఉపయోగపడినది. లౌకిక విద్య మరియు ఆత్మ సంబంధమైన జీవితములలో సాధనముగా ఉపయోగించ-బడినది.

అంతేకాకుండ మా ప్రతిధ్వనించు పిలుపు ప్రధాన సంఘములో మొదటి సండేస్కూల్ టీచర్, ఈమె ద్వారానే ప్రస్తుత మా సంఘ నాయకులు మరియు ఉపకారులు ప్రభువు యొక్క బోధలో మరియు శిక్షలో పెంచబడ్డారు.

నేను ఆమె జీవితమును బట్టి దేవునికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను మరియు మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తునందు ఆమె యొక్క స్థిరమైన విశ్వాసమును బట్టి కృతజ్ఞతతో జ్ఞాపకము చేసుకొనుచున్నాను.

జ్ఞాపకముంచుకొనుటకు జ్ఞాపకముంచు-కొనుము!

జ్ఞాపకము చేసుకొనుట విషయమై బైబిల్ అనేకసార్లు మనకు బోధించుచున్నది.

మనకొరకు గొప్ప కార్యములను చేసిన ప్రభువును జ్ఞాపకము చేసుకొనుము.

మరచిపోవడము అనేది ఎల్లప్పుడు కేవలం జ్ఞాపకశక్తికి సంబంధించిన సాధారణ వైఫల్యం మాత్రమే కాదు. బైబిల్ దాని గురించి చాలా తీవ్రముగా తెలియ-జేసినది. కృతజ్ఞత కలిగియుండుట అనేది ఎంతో ప్రాముఖ్యమైనది. ఎందుకంటే అత్యంత నిర్లక్ష్యమైన వాటిలో ఒకటి అయినప్పటికి లేఖనములలో ఉదహరించ-బడిన అత్యంత ప్రమాదకర పాపములలో ఒకటి ఈ మరచిపోయే పాపము.

ఏదో ఒక స్పష్టమైన సంగతినే మనము పాపముగా తరచు ఆలోచిస్తాము - తిరుగుబాటు, కోపము,





## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయడానికి సహాయపడుతుంది!

మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, పేపాక్, చెన్నై- 600 005, ఇండియా
సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

ఏదో ఒక స్పష్టమైన సంగతినే మనము పాపముగా తరచు ఆలోచిస్తాము - తిరుగుబాటు, కోపము, మోసము, అపవిత్రత లేక గర్వము. అయితే హృదయము యొక్క అత్యంత యుక్తి కలిగిన స్థితి గురించి కూడ బైబిల్ మనలను హెచ్చరిస్తుంది. దేవుని మరువడము మరియు ఆయన మంచితనమును మరచిపోవడము.

దేవుని మాట మనలను హెచ్చరిస్తుంది మరియు మనకు జ్ఞాపకము చేస్తుంది.

- ద్వితియోపదేశకాండము 6:12. బానిసదేశములో-నుండి నిన్ను రప్పించిన యెహోవాను మరువకుండ నీవు జాగ్రత్తపడుము....
- ద్వితియోపదేశకాండము 8:2. అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసుకొనుము.
- కీర్తన 103:2. నా ప్రాణమా, యెహోవాను సన్ను-తించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము.
- 1 దిన వృత్తాంతములు 16:12 ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను జ్ఞాపకము చేసికొనుడి ఆయన సూచక క్రియలను ఆయన నోటి తీర్పులను జ్ఞాపకము చేసికొనుడి.
- కీర్తన 77:11-12 యెహోవా చేసిన కార్యములను, పూర్వము జరిగిన నీ ఆశ్చర్యకార్యములను నేను మనస్సునకు తెచ్చుకొందును నీ కార్యమంతయు నేను ధ్యానించుకొందును.

బైబిలులో మరచిపోవడము అనేది కేవలము జ్ఞాపకముంచుకోవడములో విఫలత చెందడము మాత్రమే కాదు గాని, కృతజ్ఞత విషయములో విఫలత.

ఇది ఒక వ్యక్తి ఆశీర్వాదమును ఆనందించుచు, దానిని అనుగ్రహించిన వారిని మరచిపోవడము. ఇది ఒక వ్యక్తి దయను పొందుకొని, దానిని పొందుకున్నామని గుర్తించడములో విఫలత చెందడము. ఇది ఈ రోజు వారి పరిస్థితిని బట్టి ప్రజలు ఉత్సవములు జరుపుకొందురు, ఆ స్థితికి వచ్చుటకు కారణమైన త్యాగములను, ప్రార్థనలను మరియు నమ్మకత్వమును మరచిపోవడము.

బైబిలంతటిలో, ఇతరుల మంచితనము ద్వారా ఆశీర్వదింపబడిన ప్రజలను మనము కనుగొందుము, అయినప్పటికి జ్ఞాపకము చేసుకొనుటలో విఫలత చెందారు. వారి కథలు కేవలము వారిని విమర్శించడానికి మాత్రమే వ్రాయబడలేదు అయితే అవి మనకు హెచ్చరికగా ఉండుటకు వ్రాయబడ్డాయి.

మనకంటూ మనము వేసుకోవలసిన ప్రశ్న ఏమిటనగా:

మనలను ఆశీర్వదించడానికి దేవుడు ఉపయోగించిన ప్రజలను మరచిపోవుచు దేవుని ఆశీర్వాదములను మనము ఎప్పుడైనా ఆనందించామా?

## 1. మరచిపోయిన ఉపకారము. యోసేపు మరియు పానదాయకుల అధిపతి! ఆదికాండము 40-41!

యోసేపు యొక్క ప్రయాణము తిరస్కారము మరియు అసంతృప్తితో నిండిపోయినది. అతని స్వంత సహోదరులు అతనిని అసూయించారు, దాసత్వములోనికి అతనిని అమ్మి వేశారు, మరియు అతని కుటుంబ ఆదరణ నుండి అతనిని వేరు చేశారు. ఐగుప్తులో ఉన్నప్పటికి, దేవుడు యోసేపుతో కూడ ఉండెను.

పోతీఫరు భార్యతో అబద్ధముగా నిందింపబడిన తరువాత, యోసేపు చెరసాలలో వేయబడ్డాడు. అక్కడ కూడ, దేవుడు అతనికి దయను చూపించాడు మరియు కలలను వివరించు అతని వరమును ఉపయోగించాడు.

ఒకరోజు, ఫరో యొక్క పానదాయకుల అధిపతి మరియు భక్ష్యకారుల అధిపతి అను వీరిద్దరు యోసేపుతో కూడ చెరసాలలో ఉండిరి. ఇద్దరు కలవరపరిచే కలలను కనియుండిరి. దేవుడు ఇచ్చిన జ్ఞానముతో, యోసేపు వాటిని వివరించాడు. భావము నెరవేరెను, పానదాయకుల అధిపతి తన పూర్వ స్థితికి ఫరో రాజ భవనములో తిరిగి వచ్చెను.

పానదాయకుల అధిపతి రాజుగారి దగ్గరకు వెళ్లుటకు సిద్ధపడుచుండగా, యోసేపు ఒక చిన్న మనవిని చేసుకున్నాడు.

— నీకు క్షేమము కలిగినప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొని నాయందు కరుణించుము...

యోసేపు బహుమానము కొరకు అడుగలేదు. అతడు జ్ఞాపకము చేసుకొనుమని మాత్రమే అడిగాడు.

అయితే బైబిల్ ఒక బాధకరమైన వాస్తవస్థితిని వ్రాసినది:

అయితే పానదాయకుల అధిపతి యోసేపును జ్ఞాపకము చేసికొనక అతని మరచిపోయెను. ఆదికాండము 40:23.

పానదాయకుల అధిపతి విలాసవంతమైన జీవితమునకు తిరిగిరాగా యోసేపు చెరసాలలో విడిచి-పోయాడు. విడిక్షణను పొందుకొన్న వ్యక్తి ఎవరిద్వారానైతే దేవుడు అతనికి విడిక్షణ ఇచ్చాడో ఆ వ్యక్తిని మరచిపోయాడు.

కొన్నిసార్లు వారికి చూపబడిన దయను ప్రజలు మరచిపోవుదురు ఎలయనగా వారు వారి స్వంత ఆశీర్వాదములలోనే లీనమైపోతారు. పానదాయకుల అధిపతి ఎంతమాత్రము చెరసాలలో లేడు, మరియు అతని గతకాలములోని బాధ త్వరగా మరువబడినది. యోసేపు బాధకన్న అతనికి తన స్వాతంత్ర్యమే చాలా ప్రాముఖ్యమైపోయినది.

అయితే మనిషి మతిమరుపు దేవుని నమ్మకత్వమును ఎప్పటికిని రద్దు చేయదు.

మరి రెండు సంవత్సరములు, యోసేపు పానదాయకుల అధిపతిచేత మరువబడ్డాడు, అయితే అతడు ఎప్పటికిని దేవునిచేత మరువబడలేదు. ఆమేన్!

నిర్ణయింపబడిన సమయములో, ఏ మానవుడు మాయలేని విధముగా దేవుడు తలుపును తెరచాడు. యోసేపు ఒకే రోజే చెరసాల నుండి రాజ భవనమునకు వెళ్లాడు.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, ఈ కథ మనకు జ్ఞాపకము చేయునదేమనగా ప్రజలు మనము చేసిన దానిని జ్ఞాపకముంచుకోవడము లేక గుర్తించడము ద్వారా మనము మన విలువను కొలవకూడదు. మానవ గుర్తింపు ద్వారా మాత్రమే మన బహుమానము రాదు. దేవుడు దయకు సంబంధించిన ప్రతి కార్యమును, ప్రతి త్యాగమును, మరియు ప్రతి నమ్మకత్వమునకు సంబంధించిన క్షణమును చూస్తాడు.

ధైర్యము కలిగియుండుడి.

రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును. మత్తయి 6:6.

అయితే ఈ కథ మనకు సవాలును కూడ విసురుతుంది.

. ఈ ప్రయాణములో మనకు ఎవరు సహాయము చేశారు?

మనము ఎవరిని మరచిపోయాము?

. మనము ఇబ్బంది పడుచున్న సమయములో మన కొరకు ఎవరు ప్రార్థన చేశారు?

. మనము విడిచిపెట్టాలనే ఆలోచనలో ఉన్నప్పుడు మనకు ఎవరు సహాయము చేశారు?

మన భారములను మోయుటకు మనకు సహాయము చేసిన ప్రజలను మరచి మన ఆశీర్వాదములను జ్ఞాపకము చేసుకొను ప్రజలుగా మనము ఎప్పటికి మారకుందుముగాక.

## 2. మరువబడిన తండ్రి యోవాషు మరియు యెహోయాదా! 2వ దినవృత్తాంతములు 24!

నమ్మకత్వమును మరచిపోయిన బాధకరమైన ఉదాహరణలలో రాజైన యోవాషు కథ ఒకటి.

తరువాయి భాగము 8వ పేజీలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## సెప్టెంబర్ 19 2026నుండి 2026 అక్టోబర్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

సెప్టెంబర్ 19. మా విషన్‌పనివారి నమ్మకమైన సేవ మరియు గొప్ప సమర్పణను బట్టి

సెప్టెంబర్ 20. మా ప్రార్థన భాగస్వాములు, సప్‌స్ట్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, సువార్త భాగస్వాములు, ప్రార్థనా మనవుల భాగస్వాములు మరియు వారి కుటుంబములమీద దేవుని సమృద్ధి కనికరమును బట్టి.

సెప్టెంబర్ 21. మా ప్రధాన సంఘములో ప్రవేశించిన నూతన విశ్వాసుల ఆశీర్వాదమును బట్టి.

సెప్టెంబర్ 22. ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలో మా ఆదివారపు ఆరాధన కార్యక్రమములో దేవుని వాక్యము యొక్క శక్తి అనుభవించుటను బట్టి

సెప్టెంబర్ 23. ఎటువంటి అంతరాయములు లేకుండ మా సువార్త ముద్రణా యంత్రము పనిచేయుచుండుట మరియు దాని ప్రభావవంతమైన పనివారి సమర్పణతో కూడిన సేవను బట్టి.

సెప్టెంబర్ 24. మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ వీడియో పరిచర్య యొక్క రెండు నిమిషముల వర్తమానము ద్వారా రూపాంతరము చెందిన జీవిత సాక్ష్యములను బట్టి.

సెప్టెంబర్ 25. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల, మరియు మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సుల మీద ఆయన ఆశీర్వాదములను బట్టి.

సెప్టెంబర్ 26. ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక పరిచర్యను నమ్మకముగా సహకరించు సమర్పణ కలిగిన ఉప సంపాదకులతో మా పరిచర్యను ఆశీర్వదించినందుకు.

సెప్టెంబర్ 27. మా సీనియర్ పాస్టర్ మరియు మా పలురకములైన పరిచర్యల ద్వారా సువార్త ప్రకటించు విషయములో అతని కదలని సమర్పణను బట్టి.

సెప్టెంబర్ 28. మా సీనియర్ పాస్టర్, పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అతని కుటుంబమును దైవిక కాపుదల, మంచి ఆరోగ్యము మరియు బలముతో ఆశీర్వదించుచున్నందుకు.

సెప్టెంబర్ 29. నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రాడ్యుయేషన్ కార్యక్రమమును బ్రహ్మాండమైన మరియు ఆశీర్వాదకరమైన రీతిలో నిర్వహించుటకు మనుష్యులను బలపరచినందుకు.

సెప్టెంబర్ 30. మా పరిచర్య వాహనములకు కాపుదల మరియు మా డ్రైవర్లకు క్షేమమును అనుగ్రహించినందుకు.

అక్టోబర్ 01. మా వైద్యశాల పరిచర్య ద్వార అద్భుత కార్యములను చేయుచుండుటను బట్టి.

అక్టోబర్ 02. మా ప్రధాన సంఘములో స్త్రీల సహవాసమును ఆశీర్వదించినందుకు.

అక్టోబర్ 03. యౌవన మరియు కిడ్ కేర్ పరిచర్య కొరకైన మా గ్లోబల్ విజన్‌ను ఆశీర్వదించినందుకు.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

అక్టోబర్ 04. మా నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల కొరకు దైవిక కాపుదలను బట్టి

అక్టోబర్ 05. అన్ని దేశాలపై దేవుని కాపుదల, ప్రత్యేకముగా ప్రపంచము యుద్ధ భయము మరియు విశ్రాంతిలేని స్థితిలో ఉన్నదానిని బట్టి. సమాధానము, స్థిరత్వము మరియు ప్రపంచమంతటు ఐక్యత కొరకు ప్రార్థించుము.

అక్టోబర్ 06. ప్రపంచ ఆర్థిక మాంద్యము ముగించబడునట్లు మరియు బాధపడుచున్న వారికి నిరీక్షణ మరియు విశ్రాంతి అనుగ్రహింపబడునట్లు.

అక్టోబర్ 07. ప్రపంచమంతటు ఉన్న ప్రజల ప్రాథమిక అవసరములను దేవుడు తీర్చులాగున.

అక్టోబర్ 08. దేవుని సమృద్ధి ఐశ్వర్యము ద్వారా మా పరిచర్య యొక్క ఆర్థిక అక్కరలు తీర్చబడునట్లు

అక్టోబర్ 09. అన్ని దేశముల మధ్య పరిపాలన మరియు అభివృద్ధికి సంబంధించిన ప్రతి విషయములో ఐక్యత, సమాధానము, జ్ఞానము మరియు అభివృద్ధి ఉండులాగున.

అక్టోబర్ 10. నిరంతర అభివృద్ధి మరియు మా పరిచర్యల విస్తరణ, సువార్తతో అనేకమంది ప్రజలను చేరుటకు మనుష్యులను బలపరచుట కొరకు.

అక్టోబర్ 11. అన్ని దేశాలకు ప్రభావవంతమైన పరిపాలన, నీతి మరియు బలమైన సరిహద్దు భద్రత కొరకై.

అక్టోబర్ 12. పాఠశాల విద్యార్థులందరిమీద దైవ కాపుదల ఉండునట్లు

అక్టోబర్ 13. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యులకొరకు.

అక్టోబర్ 14. భూమిమీద ఆయన రాజ్యమును నిర్మించుటకు ప్రయాసపడుచుండగా దేవుడు మాకు గొప్ప దర్శనము, బుద్ధి, మరియు కాపుదలను అనుగ్రహించునట్లు.

అక్టోబర్ 15. మా సీనియర్ పాస్టర్, పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్, మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులు మరియు ప్రమాదములనుండి కాపాడునట్లు మరియు మంచి ఆరోగ్యము, క్షేమము మరియు దైవిక కాపుదల కొరకు.

అక్టోబర్ 16. ప్రపంచమంతటు ఉన్న ఖైదీల రక్షణ కొరకు

అక్టోబర్ 17. మా దేశము యొక్క బాల బాలికలు దేవునితో సమీపముగా నివసించి మరియు ఆయన మాట ప్రకారముగా నడుచుకొనునట్లు.

అక్టోబర్ 18. ప్రతి దేశములో ఉజ్జీవము కొరకు నమ్మకముగా విజ్ఞాపన చేయు యుద్ధవీరులను దేవుడు అనేకులను లేపునట్లు.

4వ పేజీ తరువాయి భాగము

యోవాషు యేడు సంవత్సరముల వయస్సు-లోనే యూదా రాజయ్యాడు. అతడు బ్రతుకుట అనేది ఒక అద్భుతము. అతని అమ్మమ్మయైనటువంటి అతల్యా రాజ కుటుంబమంతటిని నాశనము చేయుటకు ప్రయత్నించి-నప్పుడు, యోవాషు తప్పించబడి మరియు దేవాలయ-ములో దాచబడ్డారు.

అతనిని కాపాడిన వ్యక్తి యెహోయాదా అను యాజకుడు.

యోవాషు జీవితమును కాపాడుటను కన్న ఇంకా ఎంతో ఎక్కువ యెహోయాదా చేశాడు. అతనిని నడిపించాడు, దేవుని మార్గములను అతనికి బోధించాడు, మరియు యూదాలో సత్య ఆరాధనను పునరుద్ధ-రించుటకు సహాయము చేశాడు. యెహోయాదా నాయ-కత్వము క్రింద యోవాషు ప్రభువు దృష్టికి ఏది సరియైనదో చేశాడు.

అనేక సంవత్సరములు, ఈ నమ్మదగిన దేవుని సేవకుని ఆత్మ సంబంధమైన నడుపుదల మరియు జ్ఞానమునుండి యోవాషు లాభములు పొందాడు. అయితే యెహోయాదా మరణించిన తరువాత సమస్తము మారిపోయినది.

యోవాషు దైవభక్తిలేని సలహాదారుల ఆలోచనలను విన్నాడు మరియు ప్రభువునుండి దైవాలగాడు. దేవునిని అనుసరించుటకు యెహోయాదా ఇతనిని నడిపించాడు అయితే అతడు దేవుని విడిచిపెట్టాడు.

బైబిల్ సెలవిచ్చునదేమనగా:

రాజైన యోవాషు జెకర్యా తండ్రియైన యెహోయాదా తనకు చేసిన ఉపకారమును మరచిపోయాడు (2వ దినవృత్తాంతములు 24:22).

- అతని ప్రాణమును రక్షించిన మనిషి మరువబడ్డాడు.
- అతనిని నడిపించిన మార్గదర్శకుడు మరువ-బడ్డాడు.
- అతని కొరకు ఖర్చు పెట్టిన ఆత్మసంబంధమైన తండ్రి మరువబడ్డాడు.

ఇది మనందరికి ఒక హెచ్చరికయై ఉన్నది.

ఈ రోజు అనేక మంది ప్రజలు వారున్న స్థానములో నిలువబడి ఉండుటకు కారణము వారికొరకు ఎవరో ఒకరు ఖర్చు పెట్టారు.

ఒక తండ్రి ప్రార్థన చేశాడు

ఒక కాపరి బోధించాడు

ఒక స్నేహితుడు ప్రోత్సహించాడు

ఒక మార్గ దర్శకుడు త్యాగము చేశాడు.

అయితే సఫలత ఆధ్యాత్మిక విస్మృతిని సృష్టిస్తుంది. ప్రభావితము చేయగలిగే స్థాయికి ప్రజలు చేరినప్పుడు, ఆ స్థాయికి వచ్చుటకు కారణమైనవారిని వారు మరచిపోవుదురు.

ఎవరు ఒంటరిగా పెరుగలేరని మనము ఖచ్చితముగా జ్ఞాపకము చేసుకోవాలి.

దేవుడు అతని లేక ఆమె జీవితములో దేవుడు ఉపయోగించుకున్న ప్రజలను కృతజ్ఞత కలిగిన విశ్వాసి ఘనపరచును.

## 3. మరువబడిన నమ్మకత్వము.
## నాబాలు మరియు దావీదు!
## 1 సమూయేలు 25!

నాబాలు ఐశ్వర్యవంతుడు, వేల గొఱ్ఱెలు మరియు మేకలను కలిగినవాడు. అతడు సంపదను, సుఖాలసనరులను, మరియు భద్రతను కలిగియుండెను.

అయితే అతని సఫలత వెనుక అదృశ్యమైన ఆశీర్వాద కాపుదల ఉండెను.

దావీదు మరియు అతని మనుష్యులు అరణ్యములో ఉన్న కాలమున, వారు నాబాలు యొక్క కాపరులను మరియు మందలను కాపాడారు. అతని యావత్తు సంపద పట్ల వారు భద్రత గోడగా ఉండేవారు. వారు నాబాలును మోసము చేయలేదు లేదా అతని దగ్గర ఏమీ దొంగిలించలేదు.

గొఱ్ఱెల బొచ్చు కత్తిరించు పండుగ కాలము వచ్చినప్పుడు, దావీదు తన సేవకులను సహాయము కొరకై నాబాలు దగ్గరకు పంపించాడు.

కృతజ్ఞత చూపుటకు బదులుగా, నాబాలు గర్వముగా అతని సేవకులకు ఉత్తరమిచ్చాడు. అతడు దావీదు యొక్క గుర్తింపును ప్రశ్నించాడు మరియు దావీదు మరియు అతని సేవకులు చేసిన దానిని బదులు సేవచేయుటకు తిరస్కరించాడు.

నాబాలు క్షేమమును ఆనందించాడు అయితే కాపాడిన వ్యక్తిని మరచిపోయాడు.

అతడు దావీదు నమ్మకత్వము నుండి లాభము పొందాడు అయితే దానిని గుర్తించుటకు తిరస్కరించాడు. ఇది సహజ మానవ స్వభావమై యుంటుంది. ప్రజలు ఇప్పటికే చేసిన పనులను విస్మరించి, వారు చేయుటలో విఫలమైన వాటినే మనము తరచుగా భావిస్తుంటాము. మనము ఎవరో ఒక దయతో అన్యోన్యముగా ఉంటాము మరియు దానిని అనుభవించుటకు ప్రారంభము చేస్తాము. ఏదైతే మనలను ఒకప్పుడు ఆశ్చర్యమునకు గురిచేసినదో అది సాధారణమైపోతుంది.

కుటుంబములు దీనిని అనుభవించగలవు.

సంఘములు దీనిని అనుభవించగలవు.

స్నేహత్వము దీనిని అనుభవించగలదు.

- తన భార్యయొక్క త్యాగమును ఒక భర్త మరచిపోవచ్చును, మరియు తన భర్త యొక్క త్యాగమును భార్య మరచిపోవచ్చును.
- పిల్లలు తమ తలిదండ్రుల త్యాగమును మరచిపోవచ్చును.
- విశ్వాసులు వారితో నిలిచివారి ప్రోత్సాహమును మరియు ప్రార్థనలను మరచిపోవచ్చును.

కృతజ్ఞత ఉద్దేశపూర్వకమైన జ్ఞాపకములను కోరు-కుంటుంది.

మనమేమైయున్నామో మరియు మనము ఏ స్థితిలో ఉన్నామో ఆ స్థితులకు చేరుటకు మనకు సహాయము చేసినవారిని జ్ఞాపకము చేసుకొనుటకు దేవుడు మనకు సహాయము చేయగలడు.

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Rush for admission!
Medium :Tamil (Part Time)
Hindi (Part Time)
Diploma in Theology &
Bachelor of Theology
Qualification :
10th Standard & above
Contact :
Recognised by
International Christian Leaders &
Senior Pastors for the past 57 years
The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## 4. మరువబడిన స్వాతంత్ర్యము. గిద్యోను మరియు ఇశ్రాయేలు!

గిద్యోను యొక్క కథ భయముతో ప్రారంభమవుతుంది. దేవుడు అతనిని పిలిచినప్పుడు అతడు దాగుకొని యుండెను. అతడు తనకుతా తాను బలహీనుడుగా మరియు గుర్తింపులేనివాడుగా చూశాడు. అయితే దేవుడు అతనిని పరాక్రమముగల బలాఢ్యునిగా చూశాడు.

యెహోవా దూత అతనికి కనబడి - పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడై యున్నాడని అతనితో అనెను- న్యాయాధిపతులు 6:12.

గిద్యోను విధేయత ద్వారా, దేవుడు మిద్యానీయులనుండి ఇశ్రాయేలీయులను విడిపించాడు. కేవలము 300 మంది ద్వారానే వారిని విడిపించాడు. బైబిలులో వ్రాయబడిన గొప్ప విజయాలలో ఒకదానిని గిద్యోను అనుభవించాడు.

రాజ్యము సమాధానమును అనుభవించినది ఎందుకనగా దేవుడు గిద్యోను ద్వారా పనిచేశాడు.

అయితే గిద్యోను మరణము తరువాత, ఇశ్రాయేలీయులు త్వరగా మరచిపోయారు.
బైబిల్ సెలవిచ్చునదేమనగా:

ఇశ్రాయేలీయులు చుట్టునుండు తమ శత్రువుల చేతిలోనుండి తమ్మును విడిపించిన తమ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొనలేదు. న్యాయాధి... 8:34.

వారు గిద్యోను కుటుంబమునకు దయ చూపించడములో విఫలత చెందారు.

ప్రజలు విజయమును జ్ఞాపకముంచుకున్నారు అయితే దేవుడు గిద్యోను ద్వారా ఇచ్చిన విడుదలను మరచిపోయారు.

ఇది మనందరి విషయములో ప్రమాదకరమైనది.

ప్రయాణమును మరచిపోయి ఫలితమును మనము ఉత్సవముగా పాటించగలము. మనము జవాబు పొందిన ప్రార్థనలను ఆనందించుచు, మనకు జవాబునిచ్చిన దేవుని మరువగలము.

ఇశ్రాయేలీయుల యొక్క గొప్ప సమస్య వారికి ఆశీర్వాదములు లేకపోవడము కాదు అయితే వారి సమస్య ఏమనగా ఆ ఆశీర్వాదములకు ఆధారమైన దేవుని మరచిపోయారు.

ప్రతి ఆశీర్వాదము దేవునికి దగ్గరగా మనలను నడిపించాలి, ఆయన నుండి దూరము చేసేదిగా కాదు.

దురదృష్టవశాత్తు, ప్రపంచము యొక్క గొప్ప సవాళ్లలలో ఇది ఒకటి. మనము ఆశీర్వాదముల కొరకు దేవుని అడుగుదుము అయితే కొన్నిసార్లు మనము పొందుకున్న ఆ ఆశీర్వాదములే ఆయనకు దగ్గరగా నడిపించుటకు బదులు దూరముగా నడిపిస్తాయి.

## 5. స్వస్థపరచిన యేసు మరువబడ్డాడు. పదిమంది కుష్ఠరోగులు మరియు మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు! లూకా 17!

మరచిపోవు విషయాలకు సంబంధించి అత్యంత శక్తికలిగిన చిత్రాలలో ఇది ఒకటిగా పదిమంది కుష్ఠరోగుల కథలో కనుగొనబడినది కాబోలు.

కుష్ఠరోగము అనేది వినాశకరమైన వ్యాధి. దానిని అనుభవించుచున్నవారు సమాజమునుండి ప్రత్యేకించబడ్డారు, సాధారణ జీవితములు జీవించలేని స్థితి మరియు తరచుగా బహిష్కరించబడినవారుగా చూడబడ్డారు.

పదిమంది కుష్ఠరోగులు యేసుని చూచి కేకలు వేశారు: యేసు ప్రభువా, మమ్మును కరుణించుము! లూకా 17.13.

యేసుక్రీస్తు కనికరమును చూపి వారందరిని స్వస్థపరచాడు.

పదిమంది జీవితములు మార్చబడ్డాయి
పదిమంది రెండవ అవకాశమును పొందుకున్నారు.
పదిమంది దేవుని శక్తిని అనుభవించారు.
అయితే ఒకే ఒక్కడు తిరిగివచ్చాడు.

యేసుక్రీస్తు అడిగారు: పదిమంది శుద్ధులైరి కారా, ఆ తొమ్మండుగురు ఎక్కడ? లూకా 17:17.

తొమ్మండుగురు అద్భుతమును పొందుకున్నారు అయితే అద్భుతము చేసిన వ్యక్తిని మరచిపోయారు.

వారు స్వస్థతను పొందుకున్నారు అయితే కృతజ్ఞతతో మరియు ఆరాధనతో తిరిగి వచ్చు విషయములో విఫలత చెందారు. వారి గొప్ప నష్టము శారీరక సంబంధమైనది కాదు - అది ఆత్మ సంబంధమైనది. వారు గుర్తింపు అవకాశమును పోగొట్టుకున్నారు మరియు ఆయన చేసినదానిని బట్టి యేసుక్రీస్తును ఘనపరచడము మరచిపోయారు. ఎన్నిసార్లు మనము ఇదే విషయాన్ని చేస్తాము?

మనకు సహాయము కావలసినప్పుడు మనము మొఱ్ఱపెట్టుదుము మనము కష్టములను ఎదుర్కొన్నప్పుడు దేవుని వెదకుదుము. మనము అద్భుతాలకొరకు, స్వస్థత కొరకు, నడిపింపు కొరకు మరియు పురోగతి కొరకు ప్రార్థిస్తాము.

అయితే జవాబు వచ్చినప్పుడు, మనము కృతజ్ఞతతో ఆయన దగ్గరకు తిరిగి వస్తున్నామా?

దేవునికి మన కృతజ్ఞత అవసరములేదు. అయితే మనము కృతజ్ఞతను అక్కఱ కలిగియున్నాము. ఎందుకనగా అది మన హృదయాలను ఆయనతో సంబంధము కలిగియుండులాగున చేస్తుంది మరియు ప్రతి ఆశీర్వాదమునకు ఆధారము ఆయనేయని మనకు జ్ఞాపకము చేస్తుంది.

తరువాయి భాగము 9వ పేజీలో

**ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము**

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

**పన్ను మినహాయింపు**

పేద మరియు అనాధ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క చరిత్ర!

అతడు వెదజల్లి దరిద్రులకిచ్చెను అతని నీతి నిరంతరము నిలుచును అని వ్రాయబడియున్నది. విత్తువానికి విత్తనమును తినుటకు ఆహారమును దయచేయు దేవుడు మీకు విత్తనము దయచేసి విస్తరింపజేసి, మీరు ప్రతి విషయములో పూర్ణ ఔదార్య భాగ్యముగలవారగునట్లు, మీ నీతిఫలములు వృద్ధి పొందించును. 2వ కొరింథీ.. 9:9-10

దాదాపు 28 సంవత్సరాల క్రితము, అనేకమంది పేదపిల్లలు ఒక గుడి అనేది ఏమి లేకుండ గ్రామములో అనగా ఎక్కడైతే మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల నిలిచియున్నదో అక్కడ తిరుగుట ఉండటమును నేను చూశాను. ఈ పిల్లలలో అనేకులు వారికి పేదరికము కారణముచేత పాఠశాలకు హాజరగుటకు అసమర్థులైరి.

ఆ కాలమున, మేము బైబిల్ కోర్సు నిర్వహించాము - షార్ట్ టైమ్ బైబిల్ కరస్పాండెన్స్ సర్టిఫికెట్ కోర్సు గ్రూపు బైబిలు అధ్యయనములను మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు (మీ కొరకు నూతన జీవితము) నుండి పాఠములను ఉపయోగిస్తు నిర్వహించుచుంటిమి. ఇంగ్లీషు మరియు తమిళము భాషలో నిర్వహించుచుంటిమి. ప్రతి గ్రూపులో దాదాపు 100 మంది వెనుకబడిన పిల్లలు ఉండేవారు, మరియు అనేక ఇతర ప్రదేశములలో ఇలాంటివి అనేకము ఉండేవి. వారు హాజరగుటకు



ప్రోత్సహించుటకు, మేము వారికి తినుపదార్థములను ఇచ్చేవారము. క్రమముగా, పిల్లలు సాధారణ ఆంగ్ల పదములను మరియు క్రైస్తవ పాటలను నేర్చుకోవటము ప్రారంభము చేశారు. వారు ఇంటివద్ద ఈ పాటలు పాడుట ప్రారంభము చేసినప్పుడు, వారు వారి తల్లిదండ్రులకు గొప్ప ఆనందమును తీసుకొనివచ్చారు.

ఆ సమయములో, ఈ పేద పిల్లల కొరకు ఆ గ్రామములో ఇంగ్లీషు మీడియమ్ పాఠశాలను ప్రారంభించుటకు భారమును దేవుడు నా హృదయములో ఉంచాడు.

మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధికలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే. ఫిలిప్పీ...2.13.

నా ప్రియమైన స్నేహితులలో ఒకరైన శ్రీ. శ్యామ్ డ్యానియేల్ ద్వారా ఈ దర్శనమును ప్రభువు స్థిరపరచాడు. ఈ విధముగా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ప్రారంభము చేయబడినది.

ప్రారంభ సంవత్సరములు అనేక సవాళ్ళతో నిండిపోయాయి. నేను అపారమైన ఆర్థిక కష్టములను దాదాపుగా నేను ఒక్కడినే ఎదుర్కొనవలసియుండెను. అనేకులైన తల్లిదండ్రులు మా పాఠశాలలో తమ పిల్లలను ఆసక్తితో చేర్పించినప్పటికి, ప్రతి నెల ఉపాధ్యాయ సిబ్బందికి జీతాలు ఇవ్వడము అనేది నిరంతర పోరాటముగా ఉండెను.



ఏది ఏమైనా, ఈ నిరుపేదలైన పిల్లలు ఇంగ్లీషులో నన్ను పలకరించు-చున్నప్పుడు మరియు సంతోషముగా ఆంగ్ల పాటలు పాడుచున్నప్పుడు నేను మాది నూతనపరచబడిన బలమును కనుగొని కష్టము ఉన్నప్పటికి పరిచర్యను కొనసాగించుటకు తీర్మానించు-కున్నాను.



సాధ్యమైనంత మట్టుకు, నా భార్య మరియు నేను మా వ్యక్తిగత ఖర్చులు తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నాము అప్పుడు మా విద్యాపరమైన అసిస్టెంట్ కార్యక్రమము ద్వారా అక్కడలో ఉన్న పిల్లల విద్యాభ్యాసమునకు సహాయము చేయు-వచ్చును. ఇద్దరు ఔదార్యము కలిగిన సహోదరులు పాఠశాల భవనమును కట్టించుటలో సహాయము చేశారు. ప్రతి దినము పాఠశాలను నడిపించుటకు ఎవరు ముందుకు రాలేదు. తత్ఫలితముగా, అనేక సందర్భములలో, మా వ్యక్తిగత వస్తువులను అనగా చివరికి మా బంగారమును అమ్మివేసి ఉపాధ్యాయుల మరియు సిబ్బంది జీతాలను చెల్లించుటకు బలవంతపెట్టబడ్డాము.

కొన్ని సంవత్సరముల క్రితము, వైద్యశాలలో అడ్మిట్ అయిన స్నేహితుని దర్శించు అవకాశమును నేను కలిగియుంటిని. ఏది ఏమైనా, దర్శించు వేళల సమయములో నేను వెళ్ళలేదు. కావున్న నేను వైద్యశాల ద్వారా సంకోచిస్తు నడిచాను.

కారిడార్ ద్వారా నేను నా మార్గములో నడుచుచుండగా, అనేక వైద్యులు, ముఖ్యమైన వైద్యునితో కలిసి నాకు ఎదురుగా వచ్చి నన్ను కలిశారు. వానిని గుర్తించకుండ, నాకుగా నేను వారి మార్గములో ఐ సి యు దగ్గర నిలిచియుంటిని. అవమానముగా మరియు ఇమడలేనట్లుగా అనిపించడము ద్వారా, నేను త్వరగా మూలకు జరిగి క్షమించమని అడిగాను.

నేను ఆశ్చర్యపోయే విధముగా, వైద్యులలో ఒకరు నా దగ్గరకు త్వరగా వచ్చి, నా యెదుట మోకాళ్లని, నా కాళ్లు పట్టుకొని ఏడ్వడము ప్రారంభము చేశాడు.

అతడు ఈ విధముగా చెప్పాడు,

సార్, నేను విద్యలేని మరియు పేద కుటుంబమునుండి వచ్చాను, నేను నా విద్యాభ్యాసమందు ఎంతో కష్టపడ్డాను.




అయినప్పటికీ వీరు నన్ను సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో చేర్చుకున్నారు. వీరు నాకు ఉచిత విద్య, యూనిఫామ్, భోజనము మరియు నాకు కావలసిన ప్రతి సహాయమును అందించారు. నేను ఎటువంటి స్కూల్ ఫీజు కట్టలేదు, అయితే మీ దయవల్ల నేను నా విద్యాభ్యాసమును పూర్తిచేసుకోగలిగాను. తరువాత, నేను వైద్యసంబంధమైన చదువులు చదువుకున్నాను మరియు ఈ రోజు నేను దేవుని కృపచేత డాక్టర్‌గా అయ్యాను. నా పాఠశాల దినములలో నేను పొందుకున్న ఆత్మసంబంధమైన పునాది ఇప్పటికీ నిరంతరము నన్ను నడిపిస్తుంది. ఇప్పుడు నేను నాతోటి పనివారితో సువార్తను పంచుకొనుచున్నాను.

అక్కడ ఉన్న ప్రతి ఒక్కరు ఎంతగానో కదలిపోయారు. మేము ఆశ్చర్య-ముగా నిలిచిపోయాము. ఆ యౌవనస్థుని జీవితములో దేవుడు చేసిన ఆశ్చర్యకార్యమునకు మేము సాక్ష్యులమైతిమి. వైద్యులు నన్ను ఎంతో గౌరవముతో చూచుకున్నారు, అయితే సమస్త మహిమ దేవునికే చెల్లునుగాక.

మా పాఠశాల నుండి ఇటువంటి సాక్ష్యములు అనేకములున్నవి, సర్వశక్తుడైన ప్రభువునందు స్థిరమైన విశ్వాసమును కలిగియుండుటచేతనే మేము ఈ పరిచర్యను ఇప్పటివరకు కొనసాగించుచున్నాము.

ఈ రోజు 500 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఈ స్థలములో ఉన్న అన్ని పాఠశాలల మధ్యలో మా పాఠశాలయందు చదువుకొనుచున్నారు. మా పాఠశాల ఉత్తమ పాఠశాల అవార్డును పొందుకొనుటకు ఎన్నుకొనబడినది. 2008వ సంవత్సరము డిసెంబర్ 24వ తేదిన పూర్వపు ఆహారశాఖ మంత్రి సన్నిధిలో పూర్వ విద్యాశాఖ మంత్రి ద్వారా ఈ బహుమానము మాకు అప్పగింపబడినది.

ఈ పరిచర్య ద్వారా అనేకమంది విద్యార్థుల జీవితమును రూపుదిద్దుటకు దేవుడు తన కార్యమును కొనసాగించాలనేది నా ప్రార్థన. పేదరికము మరియు నిరాశలో ఉన్న పిల్లలను తీసుకొని నిరీక్షణ, ఉద్దేశము మరియు ఆశీర్వాదము వైపునకు పిల్లలను నడిపించాలనేది నా ప్రార్థన.

నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి, దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి, పరదేశినై యుంటిని నన్ను చేర్చుకొంటిరి, దిగంబరినై యుంటిని నాకు బట్టలిచ్చితిరి, రోగినైయుంటిని, నన్ను చూడవచ్చితిరి, చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరని చెప్పెను. అందుకు నీతిమంతులు- ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొని యుండుట చూచి నీకు ఆహారమిచ్చితిమి? నీవు దప్పిగొని యుండుట చూచి యెప్పుడు దాహమిచ్చితిమి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివైయుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి నీ యొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. అందుకు రాజు- మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును మత్తయి 25.35-40.

*******************

7వ పేజి తరువాయి భాగము

జ్ఞాపకము చేసుకొను హృదయము!

దేవుని ప్రజలు జ్ఞాపకము చేసుకోవాలని బైబిల్ పలుమార్లు తెలియజేస్తుంది.

ఆయన నమ్మకత్వమును జ్ఞాపకము చేసుకొనుము

ఆయన వాగ్దానములను జ్ఞాపకము చేసుకొనుము

మన జీవితములలో ఎవరినైతే ఆయన ఉంచాడో వారిని జ్ఞాపకము చేసుకొనుము.

అన్నింటికి పైగా, ఆశీర్వదించిన మరియు మనలను కాపాడుచున్న ప్రభువును జ్ఞాపకము చేసు-కొనుము.

మరచిపోవుట అనేది గర్వమునకు నడిపిస్తుంది. జ్ఞాపకము చేసుకోవడము అనేది ఆరాధనకు నడిపిస్తుంది.

పానదాయకుల అధిపతి యోసేపు దయను మరచిపోయాడు.

యోవాషు యెహోయాదా నడిపింపును మరచిపోయాడు.

ఇశ్రాయేలు గిద్యోను యొక్క విడుదలను మరచిపోయారు.

తొమ్మండుగురు యేసుక్రీస్తు యొక్క కనికరమును మరచిపోయారు.

వారి పొరపాట్ల నుండి మనము నేర్చుకొందుము గాక.

జ్ఞాపకము చేసుకొను ప్రజలుగా మనము మార్పు చెందుదుము గాక.

మీకోసము త్యాగము చేసిన తల్లిదండ్రులను జ్ఞాపకము చేసుకొనుము!

మీ ప్రక్క నిలిచిన స్నేహితుడిని జ్ఞాపకము చేసుకొనుము!

మీ కొరకు ప్రార్థించిన దేవుని సేవకుని జ్ఞాపకము చేసుకొనుము!

అన్నింటికి పైగా, మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తువారిని జ్ఞాపకము చేసుకొనుము. మనమింకను పాపులమైయుండగానే మనకొరకు ప్రాణమిచ్చాడు, షరతులు లేకుండ ప్రేమించినవాడు, మీ కొరకు మరియు నా కొరకు మరణించి తిరిగి లేచినవాడు. తనతో నిత్యము జీవించుటకు మనలను మరల తీసికొనిపోవుటకు రాబోవుచున్న వానిని జ్ఞాపకము చేసుకొందాము.

కేవలము ప్రజలను మరచిపోవడము అనేది గొప్ప ప్రమాదము కాదు.

దేవుని మరచిపోవుట అనేది గొప్ప ప్రమాదము.

మన ప్రయాణమంతటిలో దేవుడు ఉపయోగించిన నమ్మకమైన ప్రతి వేళని మరియు ప్రతి శ్రేష్ఠమైన వరమును గుర్తించు కృతజ్ఞత కలిగిన హృదయాలుగా మన జీవితములు గుర్తింపబడునుగాక.

ప్రతి ఆశీర్వాదము ఎవరినుండియైతే వస్తుందో ఆయనను మనము మరచిపోకుందుముగాక.

నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము, ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము. - కీర్తన 103.2.

-----------------

## గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

## OUR QR CODE:

ECHO OF HIS CALL

Scan to pay with any UPI app

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, ట్రాక్టులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-  జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్ము నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను సవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**

on 7th SEPTEMBER , 2026

**If un-delivered please return to:**

**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**